కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

నెం.ఈ-పి.ఎ.సి.యస్/కంప్యూటరైజేషన్/2025-26 తేది:07.08.2025.

సర్కులరు

విషయము : కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో గల ePACSల నందు POS పరికరములు మరియు QR Scanners సరఫరా చేయుట – గురించి.

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో గల బ్రాంచీల నందు గల ఖాతాదారులందరు తమ లావాదేవీలను మొబైల్ బ్యాంకింగ్ మరియు UPI platform ద్వారా జరుపుకొనుచున్నారు.

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో గల అన్ని ePACSనందు గల ఖాతాదారులకు అట్టి సౌలభ్యము కల్పించవలెనన్న ఉద్దేశ్యముతో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు యాజమాన్యం అన్ని ePACS లకు POS మరియు QR Scanners లను సరఫరా చేయుటకు నిర్ణయించుట జరిగినది.

POS machines మరియు QR Scanners పొందవలెనన్న దిగువ తెలుపబడిన డాక్యుమెంట్లను బ్యాంకునకు సమర్పించవలసివున్నది.

1. పి.ఎ.సి.యస్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్.
2. పి.ఎ.సి.యస్ బైలా కాపీ.
3. పి.ఎ.సి.యస్ GST సర్టిఫికెట్.
4. పి.ఎ.సి.యస్ పాన్ కార్డ్.
5. పి.ఎ.సి.యస్ కరెంట్ ఎకౌంటు స్టేట్‌మెంట్ (సదరు ఎకౌంట్ నందు యితర లావాదేవీలు జరుపరాదు)
6. సంఘ సి.ఇ.ఓ యొక్క పాన్ & ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబరు.
7. Authorised Signatory Declaration (ASD).
8. పి.ఎ.సి.యస్ Over all Details in Given format
9. పి.ఎ.సి.యస్ యొక్క తీర్మానము మరియు పి.ఎ.సి.యస్ యొక్క లీగల్ పేరుతో మాత్రమే తెలుపవలెను.
10. బ్యాంకు స్టాఫ్/డిపార్ట్‌మెంట్ స్టాఫ్ PICలు గా వున్న యెడల వారి యొక్క Order Copy ను కూడా పంపవలెను.

పై తెలుపబడిన పత్రములు అన్నియు atms@krishnadccb.com అడ్రస్‌నకు మెయిల్ ద్వారా పంపవలెను. ఇందుతో జతపరచబడిన ప్రొఫార్మాలను పూర్తి చేసి Soft copy ని KrishnadccbB@NCS24 whatsup group నందు లేదా పైన తెలుపబడిన ఈ-మెయిల్ అడ్రస్సునకు తేది. 14.08.2025లోపు అందులాగున పంపవలసినదిగా కోరటమైనది. ఈ ప్రక్రియ నందు సందేహములు కలిగిన యెడల 9949061281 సంప్రదించగలరు.

కావున, అందరు బ్రాంచి చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు, సూపరువైజర్లు మరియు PACSల CEOలు పైన తెలుపబడిన విషయమును జాగ్రత్తగా పరిశీలించి వారి బ్రాంచి పరిధిలో గల ePACS నందు అమలు జరుగు విధముగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆదేశించడమైనది. డి.సి.పి.సి. ఎ.జి.యమ్స్ వారి పరిధిలో గల బ్రాంచి నందు ePACSలు POS machines, QR Code Scanners & Voice Boxes పొందులాగున తగు చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించడమైనది.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

Encl: 1. ASD Format
2. Store Details
3. Resolution PACS

టు
జిల్లాలోని అందరు బ్రాంచి చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు మరియు సూపరువైజర్లు.
" అన్ని పి.ఎ.సి.యస్‌ల ముఖ్య కార్యనిర్వహణాధికారులు.
" అన్ని డి.సి.పి.సి కార్యాలయములకు.
నకలు : అందరు ఎ.జి.యమ్‌లు, డి.జి.యమ్‌లు మరియు జి.యమ్‌లకు.

Scanned with OKEN Scanner